సూర్య 17వ వసంతంలోకి

www.suryaa.com

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

మంగళవారం 20, ఆగస్టు 2024 పేజీలు - 8


# ప్రజావాణి పిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్



నల్గొండ జిల్లా బ్యూరో

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదుల పై ఆయన సమీక్షిస్తూ ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని, ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. సోమవారం (22)మంది ఫిర్యాదారులు వారి ఫిర్యాదులను సమర్పించారు. వీటిలో ఎక్కువగా వ్యక్తిగత అంశాలు, భూములు, ఉద్యోగ, ఉపాధికి సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో

# అవార్డు గెలుచుకున్న సూర్య ఫోటోగ్రాఫర్ చిలుముల నరేందర్

నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో నల్గొండ జిల్లా సీనియర్ ఫోటో జర్నలిస్ట్ చిలుముల నరేందర్, కేటగిరి 1 విభాగంలో రైతు భరోసా అంశంల పై కన్సోలేషన్ అవార్డు హైదరాబాదులో గ్రీన్ పార్క్ హెూటల్‌లో సోమవారం ఉదయం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, ఐ అండ్ పిఆర్ కమిషనర్ హనుమంతరావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. సూర్య ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో దోసపాటి సత్యనారాయణ, నల్గొండ జిల్లా బ్యూరో మాధురి యాదగిరి సూర్య సిబ్బంది అభినందించారు.

# సాగు నీటికోసం ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

## అదనపు కలెక్టర్ శ్రీనివాస్





నల్గొండ జిల్లా బ్యూరో

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ, ఏఎమ్మా ర్పీలో లెవెల్ కెనాల్‌ల ద్వారా సాగు నీటిని అన్ని గ్రామాలకు, అందరు రైతులకు అందిస్తామన్న భరో సాను రైతులకు కలిగించాలని అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సాగు నీటి కోసం ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్న విషయాన్ని మరోసారి స్పష్టంగా తెలియజేయాలన్నారు. సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమా వేశంలో వివిధ అంశాలపై సమీక్షించారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ఈ సీజన్‌లో మూడవ విడత జ్వర సర్వే నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందాలు అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులో తిరిగి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫీవర్ సర్వేపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపించాలని ఆయన వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. వనమహెూత్సవం కింద నిర్దేశించిన లక్ష్యాలను ఆయా శాఖల అధికారులు పూర్తి చేయాలని, వానకాలం సీజన్ ముగిసేలోపు నిర్దేశించిన సమయంలోగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఉన్నత పాఠశాలను, ఆస్పత్రిని కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడంలో భాగంగా చేపట్టిన అంశాలపై ఆయన సంబంధిత ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు. చేనేత, జౌళి వస్త్రాలను ప్రోత్సహించే విధంగా సోమవారం ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించాలని అదనపు కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా ఇటీవలి కాలంలో జిల్లాకు బదిలీపై వచ్చిన పలువురు జిల్లా అధికారులను జిల్లా అధికారుల సంఘం శాలువాతో సన్మానించి స్వాగతం తెలుపగా అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమిని సందర్భంగా నల్గొండ బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం బ్రహ్మకుమారీలు జిల్లా అధికారులకు రక్షాబంధనం చేశారు. అలాగే జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వసతి గృహ విద్యార్థినిలు సైతం జిల్లా అధికారులకు రక్షాబంధనం గావించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ జిల్లా ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పిటిసి ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు హాజరయ్యారు.

## పులిచింతలలో

# కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

### - నాలుగు యూనిట్ల నుండి 104 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

### - ఎస్ఈ దేశ్యానాయక్



చింతలపాలెం, మేజర్‌న్యూస్ : పులిచింతల ప్రాజెక్టు వద్ద విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది. దీంతో పులిచింతల విద్యుత్ కేంద్రం నుండి తెలంగాణ జెన్ కో అధికారులు 120 మెగా వాట్లు సామర్థ్యం కాగా నాలుగు యూనిట్ల నుండి 104 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని ఎస్ఈ దేశ్యా నాయక్ తెలిపారు. విద్యుత్ ఉత్పాదన కోసం 16,000 క్యూసెక్కుల నీటిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం ఆరు గంటల వరకు వరకు ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 42.16 టీఎంసీలుగా ఉంది. పూర్తి స్థాయి నీటిమట్టం 175 అడుగులకు గాను ఇప్పటి వరకు నీటిమట్టం 174.93 అడుగులకు చేరింది.

# బదిలీ పై జిల్లాకు వచ్చిన అధికారులకు సన్మానం



నల్గొండ జిల్లా బ్యూరో

నూతనముగా జిల్లాకు బదిలీపై వచ్చిన అధికారులకు జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో నూతనముగా జిల్లాకు బదిలీపై వచ్చిన అధికారులను అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందరికీ శాలువాలు కప్పి జిల్లాకు వచ్చినందుకు స్వాగతం పలకడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యం. శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శి మహమ్మద్ అలీ, ఆర్గనైజింగ్ కార్యదర్శి జాకీర్ అలీ, కార్యవర్గ సభ్యులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొనడం జరిగినది.

# శివగంగ లిఫ్ట్ ప్రారంభించిన ఎస్ఐ సైదిరెడ్డి

వివరాలు 8లో

### బోరబండలో న్యాయవాది పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన

## ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలని విధులు బహిష్కరించిన న్యాయవాదులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : బోరబండలో సంతోష్ కుమార్ అనే న్యాయవాదిపై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్ ఐని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ, సోమవారం రామన్నపేటలో న్యాయవాదులు విధులు బహిష్కరించిన అనంతరం జరిగిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి మజీద్ మాట్లాడుతూ, ఇటీవల కాలంలో న్యాయవాదులపై దాడులు పెరుగుతున్నాయని న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని ఆయన కోరారు. ఆయన మద్యం అమ్ముతున్న ఇంటిలో కిరాయికి ఉంటున్నారు. ఏలాంటి కారణం లేకుండా థర్డ్ డిగ్రీ ప్రయోగించి కాళ్లకు గాయపరిచారని, ఆయన అన్నారు. వెంటనే ఆ ఎస్ఐని సస్పెండ్ చేయాలని విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కేమ రామదాసు, లింగయ్య, మామిడి వెంకట్ రెడ్డి, సత్తయ్య, బర్ల డేవిడ్, నకరికంటి మొగులయ్య, ఏళ్ల శ్రీశైలం, దినేష్,శాంగిశెట్టి బాలరాజు, నోముల స్వామి, రమేష్ పాల్గొన్నారు.

## వెల్లంకిలో శ్రీమద్దెలమ్మ అమ్మవారి బోనాల పండుగ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామంలో సోమవారం శ్రీ మద్దెలమ్మ అమ్మవారి బోనాల పండుగకు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పున్న జగన్మోహన్, మాజీ ఎంపిటిసి సభ్యులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పున్నరమేష్, కోంగరి జానయ్య, పున్న నర్సింహా, అమనగంటి పెద్దలు, తాళ్ళపల్లి సత్తిరెడ్డి, ఎడ్ల సురేందర్ రెడ్డి, భాస్కర్, పిల్లల మర్రి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

***శ్రీ భద్రవతి దేవి బోనాలు***



మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీభద్రవతి దేవి బోనాలు పద్మశాలి ఆడపడుచులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బోనాలు మధ్యాహ్నం చేనేత సహకార సంఘము ఆవరణ నుండి బోనాలు బయలుదేరినవి. ఆడపడుచులు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్ష తొ మహిళలు అమ్మవారి గుడి వద్దకు వర్షం పడుతున్నా కూడా చలించకుండా భక్తి శ్రద్దలతో డప్పు చప్పుళ్లతో పోతురాజుల ఆటలతో అంగారంగా వైభవంగా బోనాలు కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘము అధ్యక్షులు ఇడెం శ్రీనివాస్, గంజి, రంగయ్య, పున్న వెంకటేశం, డాక్టర్ వల్లందాస్ కృష్ణ, గంజి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో

## జంధ్యాల పూర్ణిమ వేడుకలు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం జంధ్యాల పూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు గోలి నాగరాజు నివాసంలో పద్మశాలీయుల కుల దైవం మార్కండేయ మహా మునికి పండితులు విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞోపవీత కార్యక్రమాన్ని కనుల పండువగ నిర్వహించారు. ఏడాదికి ఒకసారి వచ్చే శ్రావణ పూర్ణిమకు ఎంతో విశిష్టత కలిగి ఉందని ఎంతో పవిత్రంగా భావించే ఈ రోజున పాత జంధ్యాలను తొలగించి నూలుతో తయారుచేసిన కొత్త జంధ్యాలను ధరించడం మూలాన స్వామి వారి ఆశీస్సులు కలుగుతాయని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన జంధ్యాలను ధరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం పట్టణ అధ్యక్షుడు గోలి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు కొంగరి నరసింహారావు, జిల్లా ఉపాధ్యక్షులు నక్క చంద్రం, పట్టణ ప్రధాన కార్యదర్శి పిండిప్రోలు శ్రీనివాస్, కోశాధికారి చిట్టిపోలు గిరిప్రసాద్, దామోదర్, కల్వకుంట్ల రత్నాకర్ చెరుపల్లి మట్టయ్య, గౌర్రె రాజేష్ నాగుల బాలాజీ నరేందర్ పాల్గొన్నారు.

## స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామిని మొల్కోలుపు



భువనగిరి మేజర్‌న్యూస్ః ఓం నమో వేంకటేశాయ కలియుగ బ్రహ్మాండ నాయకుడు చతుర్దశ భువనాదీశుడు అయినటు వంటి స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాల 5 గంటలకు స్వామి వారికి అర్చక స్వాములు సుప్రభాత సేవ మహోత్సవాన్ని అత్యంత వైభవో పేతంగా నిర్వహించారు. సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహలక్ష్మి అమ్మవారు కొలువుదిరినటువంటి 33 కోట్ల దేవతలు కొలువు దీరిన గోపృష్ట దర్శనంను భక్తులు తిలకించారు.

## స్వర్ణగిరిలో స్వామి“ వారికి తోమాల సేవ”



భువనగిరి మేజర్‌న్యూస్ : స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం 5:45 నిమిషాలకు నిత్యారాధన పురస్కరించుకుని అర్చకస్వాములు వేద మం త్రాలతో సువర్ణ బిందె తీర్దంను బంగారపుబావి నుండి తీసుకువచ్చారు. అనంతరం ఉదయం 6 గంటలకు స్వాయి వారిని మాఢవీదుల ప్రదక్షణతో అర్చకులు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య స్వామి వారికి సలురకాల సూలదండలతో “తోమాల సేవ”ను నిర్వహించారు.

## రుణమాఫీ కాని రైతులకు గ్రీవెన్స్



నడిగూడేం,మేజర్‌న్యూస్:మండలం లో రైతు ఋణ మాఫీ కాని రైతుల నుండి మండల కేంద్రం లోని రైతు వేదిక వద్ద గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ విస్తరణాధికారి పిచ్చయ్య తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆందోళన చేయవద్దని అర్హత కలిగి ఉన్న రైతులు ఆందోళన చెంద వద్దన్నారు. ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రైతులందరికి ఋణ మాఫీ చేస్తుందన్నారు. రైతులు తమకు అందుబాటు లో ఉన్న వ్యవసాయాధి కారులకు రైతులు ఋణ మాఫీ దరఖాస్తులు అంద జేయాలన్నారు.

## ఫోటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెల్పిన కలెక్టర్

భువనగిరి మేజర్‌న్యూస్ః ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడేకల సందర్భంగా తెలంగాణ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా కమీటి ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యలయంలో కలెక్టర్ చేతేల మీదగా కేక్ కట్ చేసి ఫోటో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెల్పారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాటలాడుతు కాలగర్బంలో కలసిపోయిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో అని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గంధమల్ల రాజు,ఉపాధ్యక్షులు కృపీసీగర్ ఫణీందర్,గుజ్జ నరేష్,ప్రదాన కార్యదర్శి కోల్లోజు శివ కుమార్,కోశాధికారి మోగిలిపాక కనకరాజు,సహయ కార్యదర్శి ఎండి జాకీర్,ప్రదాన కార్యదర్శి కర్రె గణేష్,సభ్యులు దేశ్ పాండ్ నరసింహ,కృపీ నగరం అబిలాషు పాల్గోన్నారు.

### తుర్కపల్లి కేంద్రంలో

## భూ కబ్జాల పరంపర కొనసాగుతుంది

భువనగిరి(తుర్కపల్లి) మేజర్‌న్యూస్ఃమండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా ప్రక్కనే తహశీల్దార్ కార్యాలయంనకు కూతవేటు దూరంలో పాత ఎంపిడివో కార్యాయలం మరియు గ్రామ పంచాయితీ కార్యలయం పక్కనే ఉన్న లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూమిలో బాతురూం గురించి సెప్టిక్ ట్యాంక్ కింది ఆక్రమముగా రేకుల షేడ్ వేసారు. గతంలోనే రెవిన్యూ అధికారులు జ్యోతి,రవి కుమార్,బ్రహ్మయ్య, తహశాల్దారుకు ఫిర్యాదు చేయడంతో దానిని ఆపుచేసారు. కాని నేడు 2,3 రోజులు ప్రభుత్వ సెలవుదినాలు కావడంతో ఆక్రమార్కులు తిరిగి ఆక్రమ నిర్మాణాలను ప్రారంబించారు. అక్రమముగా నిర్మిస్తున్న వారిని కొంత మంది అడుగుతే సరైన సమాదానం చెప్పడంలేదు అని తెల్పారు. దీనిపై వెంటనే సంబందిత తహశీల్దార్, పంచాయితీ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని, లేనిచో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని తెల్పారు పలువురు గ్రామస్దులు.

## రెండు బైకులు ఢీ, వ్యక్తి మృతి

### ముగ్గురికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

కోదాడ, మేజర్‌న్యూస్ : రెండు బైకులు ఢీకొని ఒకరు వచ్చేదిన సంఘటన కోదాడ పట్టణ పరిధిలోని మసీదు సెంటర్ వద్ద ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గునుగుంట్ల రామకృష్ణ (48) పట్టణంలోని చెరువు బజార్ నివాసం ఉంటున్నాడు. తన మనవరాలుకి ఆరోగ్యం బాగాలేక మందులు తీసుకొని రోడ్డు దాటుతున్న క్రమంలో బస్టాండ్ వైపు నుండి హుజూర్‌నగర్ రోడ్డు వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో రామకృష్ణ అక్కడక్కడ మృతి చెందాడు. ద్విచక్ర వాహనంపై ఉన్న నల్లని మురళి, గూడెపు నవీన్, దాసోజు శ్రీను లకు గాయాలయ్యాయి అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు మృతుడి భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపారు.

# అప్పులు తీర్చలేక యువకుడు ఆత్మహత్య



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : నల్లగొండకు చెందిన తడకమల్ల సాయికుమార్(28) ఆన్‌లైన్ బెట్టింగ్‌లలో డబ్బులు పెడుతూ రూ.2 కోట్లు అప్పులు చేసి ఆ అప్పులు తీర్చలేక 17వ తేదీ శనివారం సెల్ఫీ వీడియో చేసి హాలియ చెక్ పోస్ట్ 14 మైలు సాగర్ లెఫ్ట్ కెనాల్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నీటి ప్రవాహానికి కొట్టుకొని వచ్చి మండలంలోని దోసపహాడ్ గ్రామ శివారులోని కాలువలో శవం అయి కనిపించినట్లు మృతుని అన్న సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. 'సేవ్ నల్లమల' పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదనుకోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు. స్వయంగా యూసీఐఎల్ లోగోతో ఉన్న వాహనంలోనే ఢిల్లీ నుంచి అధికారులు ఇక్కడ కాలుమోపారు. అటకాయించి నిలదీసిన ఆందోళనకారులకు, ప్రశ్నించిన మీడియాకు మాత్రం మొక్కలు, తొక్కలకోసమొచ్చామని బుకాయించారు. ఆయుర్వేద మందుల తయారీకవసరమయ్యే మొక్కల పరిశీలన, పరిశోధనలు చేస్తున్నట్టు నమ్మబలికారు. ఆ మరుసటి రోజు కూడా ఈ ప్రాంతంలో కేంద్రానికి చెందిన ఓ హెలికాప్టర్ ఏరియల్ సర్వే చేసిందని స్థానికులు చెబుతున్నారు. వెయ్యిమీటర్ల లోతులో వేసిన బోర్ల నుంచి నీళ్లూ మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. భూ సేకరణకు రహస్య సర్వేలు కొనసాగుతూనే ఉన్నాయి.

కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, ఏకపక్షంగా పోతున్నదని ఐదేండ్ల పాలనలో అర్థమైంది. రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. కార్పొరేట్ అనుకూల విధానాలను మరింత వేగంగా అమలు చేసింది. ఫలితంగానే దేశ ప్రజలు నేడు మాంద్యంలోకి నెట్టబడ్డారు. తాజాగా యురేనియం తవ్వకాలూ వారి ప్రయోజనాల కోసమేనని ప్రజలూ రాష్ట్ర ప్రభుత్వమూ గ్రహించాలి. భూమి లోపల ఉన్న ఈ అణుధార్మిక పదార్థం ఓసారి బయటకొస్తే సంభవించే ముప్పును ఎవ్వరూ ఆపలేరు. యురేనియం అనుభవాలను ప్రత్యక్షంగా చవిచూసిన ధనిక దేశాలు వాటి తవ్వకాల నుంచి క్రమంగా తప్పుకుంటున్నాయి. అగ్రరాజ్యం అమెరికా కూడా 1982 తర్వాత ఈ తవ్వకాలను దాదావు నిలిపేసింది. తవ్వకాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో పెద్దఎత్తున ఉద్యమాలూ సాగాయి. ఈ నేపథ్యంలో ధనిక దేశాలు యురేనియంతో నడుస్తున్న అణువిద్యుత్ కేంద్రాలను మూసేశాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో దాని వినియోగం పెంచడం ద్వారా తమ అవసరాలు తీర్చుకోవాలని భావిస్తున్నారు. బహుళజాతి సంస్థలు, బడాకార్పొరేట్ల సేవలో తరిస్తున్న మన పాలకులు అందుకు జీ హుజూర్ అంటున్నారు. మన ప్రజలను బలిపశువులను చేసి మరీ దేశ ప్రయోజనాలు తాకట్టు పెడుతున్నారు. ఇందులో మోడీ ముందున్నారు. ఆ విధానాల దుష్ఫలితాలు మనం అనుభవిస్తూనే ఉన్నాం. కేంద్రం నియంత పాలనకు బోలెడు సాక్ష్యాలు మన కండ్లముందే ఉన్నాయి. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేసిన తీరు దేశ ప్రజలకు తెలుసు. ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని చెబుతూనే వేలాదిమంది సాయుధులతో ప్రజా తిరుగుబాట్లను అణిచింది. ప్రజాస్వామ్య దేశంలో సైనికపాలన సాగిస్తున్నది. ఈ ఉదంతాలు దేన్ని తెలియజేస్తున్నాయి?

రేపు నల్లమల కేంద్రంగా సాగుతున్న యురేనియం తవ్వకాల కోసమూ ఈ చర్యలకు పోదని అనుకోలేం. కాబట్టి ప్రజలూ ప్రభుత్వం అప్రమత్తం కావాలి. ఇన్నాళ్లూ బీజేపీతో ఏ బంధం కొనసాగినా ఈ విపత్కర స్థితిలో మాత్రం తమను గెలిపించిన ప్రజలు, రాష్ట్ర ప్రయోజనాలే ప్రాధాన్యం కావాలి. కేవలం ప్రకటనలతో కేంద్రం లొంగదు. ప్రత్యక్ష కార్యాచరణకు దిగాలి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని అనుమతులూ రద్దు చేయాలి. వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. సమస్య కేవలం చెంచులదో, నల్లమలవాసులదో మాత్రమే కాదు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని 9కోట్ల మంది ప్రజల జీవన్మరణ సమస్య. రాష్ట్రం కేంద్ర సర్కారును ప్రత్యక్షంగా ఢకోనాలి. సుప్రీంకోర్టు తీర్పుతో 2013లో ఒడిస్సాలో 'వేదాంత' చేపట్టిన బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమానికి అక్కడి సర్కారు దిగొచ్చింది. స్వయంగా ప్రజాభిప్రాయసేకరణ జరిపింది. ఇందుకు కేసీఆర్ ప్రభుత్వమూ స్వయంగా వూనుకోవాలి. తన మాటకు కట్టుబడాలి. ఏ అనుమానాలకూ తావీయకుండా నిజాయితీ చాటుకోవాలి. అంతిమంగా ప్రజా ఉద్యమాలే పరిష్కారం.

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చ కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ–పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో

భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ – బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ టిపిజేఏ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయం జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే కేక్ కట్ చేసి ఫోటో జర్నలిస్ట్లు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో అని జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షుడు గంధమల్ల రాజు, ఉపాధ్యక్షులు కృపానగర ఫణిదర్, గుజ్జ నరేష్, ప్రధాన కార్యదర్శి కోల్లోజు శివ కుమార్, కోశాధికారి మోగిలిపాక కనుక రాజు, సహాయ కార్యదర్శి జాకీర్, ప్రచార కార్యదర్శి కర్రె గణేష్, సభ్యులు దేశ్ పాండ్ నరసింహ, కృపానగరం అభిలాషు పాల్గొన్నారు.

**కోదాడ :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని సోమవారం కోదాడ మండల ఫోటో



అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కెమెరాను కనుగొన్న ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్ రే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని ఫోటోగ్రాఫర్లు ఒకరికి ఒకరు అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లను కళాకారులుగా గుర్తించి ఆదుకోవాలని అన్నారు. అనంతరం ఫోటోగ్రాఫర్ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, జెమిని నరేష్, కోశాధికారి వత్సవాయి ఉపేందర్, శ్రీరామ్ కలర్ ల్యాబ్ వాసు, కార్యవర్గ సభ్యులు అల్లాబక్ష, సైదా, యస్.యస్.శ్రీను, నరసింహారావు, వీరబాబు, నరేందర్, ఉపేందర్, శ్రవణ్, మణి తదితరులు పాల్గొన్నారు.

# కెవెచ్ఆర్ ఫౌండేషన్ ఆద్వర్యంలో ఆర్దిక సహాయం

ఆత్మకూర్(ఎం)మేజర్‌న్యూస్ః మండల పరిదిలోని రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు దుంప ఇదయ్య కూతురు రేణుక అనారోగ్యంతో సోమవారం వరణించడంతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోప్పుల హరిదీప్ రెడ్డి రూ॥5వేల ఆర్దిక సహాయంను అందించారు. ఈ కార్యక్రమములో గ్రామ శాఖ అధ్యక్షులు సుదగాని లింగయ్య, మాజీ గ్రామ అధ్యక్షులు మెరుగు అంజయ్య, కర్రే అయిలయ్య, నియోజకవర్గ యూత్ కార్యదర్శి బండి నరేష్, బూడిద మహేష్,నాయకులు కర్రే మల్లయ్య, గుండకోటి లింగం,దుంప శివయ్య, దుంప రవి, సుధగాని లక్ష్మి నరసయ్య తదితరులు పాల్గోన్నారు.



# విజ్ఞాన్ యూనివర్సిటీలో ఓరియంటేషన్ డే వేడుకలు






భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలోని విజ్ఞాన్ యూనివర్శిటీలో సోమవారం బీ.టెక్ మొదటి సంవత్సరం ప్రారంభోత్సవం, ఓరియంటేషన్ కార్యక్రమాన్ని విజ్ఞాన్ యూనివర్సిటీ చైర్మన్, ఛాన్సలర్ డాక్టర్ లావు రత్తయ్య ఘనంగా ప్రారంభించారు. డీమ్డ్ యూనివర్సిటీ నిర్మాణం, పాఠ్యాంశాలు, సానుకూల అభివృద్ధి, ఇబ్బందులను అధిగమించేందుకు విద్యార్థులకు సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ప్రత్యేక అతిథి, విశ్రాంత ఐఏఎస్ అధికారి పూనం మాలకొండయ్య ఈ కార్యక్రమానికి విచ్చేసి గ్రాడ్యుయేట్ల పాత్ర, బాధ్యతలు, విశ్వవిద్యాలయం, సమాజంలో వారి పాత్ర గురించి మాట్లాడారు. విజ్ఞాన్ డీమ్డ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ కమోడో డాక్టర్ ఎం. ఎస్ రఘునాథన్ బీ.టెక్ విద్యార్థులకు కెరీర్ అవకాశాల గురించి విద్యార్థులను చైతన్యపరిచారు. ఆంధ్ర ప్రదేశ్ నర్సారావు పేట నియోజకవర్గం పార్లమెంటు సభ్యుడు, విశ్వవిద్యాలయం వైస్ ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, విశ్వవిద్యాలయంలో కల్పిస్తున్న సౌకర్యాలు, పోటీ ప్రపంచంలో విద్యార్థుల పాత్ర మరియు వారి లక్ష్యాలను చేరుకోవడానికి వారి సన్నద్ధత గురించి విద్యార్థులను ప్రోత్సహించారు. విజ్ఞాన్ స్కూల్స్ వైస్ చైర్‌పర్సన్ రాణి రుద్రమదేవి విద్యార్థులు తల్లిదండ్రులను అభినందించారు. వారి అభ్యాసం, భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ శ్రీకాంత్, విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ డీన్ ఆఫ్ ప్లేస్మెంట్స్ డాక్టర్ విజయ కృష్ణ, తాత్కాలిక డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, డీన్-స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ రుక్మిణి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సునీల్ సంకాల, మీడియా అఫైర్స్, ప్రొఫెసర్లు డా.సయ్యద్, డా.శ్రీకాంత్ డా.సురేష్ చంద్ర, డా.వేణు, డా.నవీన్, డా.శివకుమార్, డా.హిమామ్ సాహెబ్, డా. హేమలత, డా. అమీనా, డీన్లు డా.గౌరీ శంకర్, డా. మురళి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలలో తాబేలుకు వైద్యం



కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ నియోజకవర్గం పరిధిలోని చిలుకూరు మండల కేంద్రంలో ఉన్న ఎన్నెస్పీ కాలువ పక్కన గల గ్లోబస్ స్కూల్ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు స్కూల్‌లో తన వద్దకు వచ్చిన ఒక తాబేలుని ఆహారం అందించి సాకుతుండగా అది గత నాలుగు రోజులుగా ఆహారం తీసుకోకపోవడంతో సోమవారం కోదాడ పట్టణంలోని ప్రాంతీయ పశు వైద్యశాలకు తీసుకురాగా పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి.పెంటయ్య, లక్షణాల ఆధారంగా సూది మందు ఇచ్చి నాల్గురోజులపాటు యాంటీబయాటిక్ పౌడర్ కలిపిన నీటిలో ఉంచాలని, ఆహారంగా కారట్ కీరా ఇతర కాయగూరలు పండ్ల ముక్కలను చిన్నగా కత్తిరించి అందించాలని సూచించినట్లు డాక్టర్ పెంటయ్య తెలిపారు.

# శివాలయంలో స్పటిక లింగానికి హారతి ఇస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 20,04,995.

# బడుగు బలహీన వర్గాలను అవమానపరిచినట్టే

## మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ భవన్లో పత్రికా సమావేశంలో బుడిద బిక్షమయ్యగౌడ్ మాజీ ఎమ్మెల్యే కామెంట్స్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలలో పాల్గొనకపోవడం బడుగు బలహీన వర్గాలను అవమానపరిచినట్టే వారి షెడ్యూల్‌లో సమయం ఇచ్చి కూడా కార్యక్రమానికి రాకపోవడం, బడుగులను వదిలిపెట్టి క్షత్రియుల సభకు వెళ్ళిండు ఇది ఎంతవరకు సమంజసం మీకు ఒక మహనీయుని కనీసం ఒక దండ వేయని నువ్వు బలహీన వర్గాలకు క్షమాపణ చెప్పాలి. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్నకు ట్యాంక్ బండు పై విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు స్థలము, మూడు కోట్ల రూపాయలు కేటాయించారు. కనీసం ప్రభుత్వం దాని ఊసే లేదు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో జరగామ జిల్లాను పాపన్న జిల్లాగా మారుస్తామని చెప్పిండ్రు, కనీసం ఆ మహనీయుని గురించి కూడా ఒక మాట కూడా చెప్పలేదు ఇది తెలంగాణ ప్రజలకు అందరికీ అవమానకరము.

# జాతీయ స్దాయి కరాటే పోటీలలో మోత్కూరు విద్యార్దులు

మోత్కూర్ మేజర్‌న్యూస్ః జిల్లా కేంద్రంలోని జి.ఎస్.ఆర్ గార్డెన్‌లో టైగర్ కుంగ్ పూ ఆద్వర్యంలో నిర్వహించిన జాతీయ స్దాయి కరాటే పోటీలలో మోత్కూర్‌కు స్టాండర్డ్ పిటూరియో ఇంటర్నేషనల్ కరాటేకు చెందిన పలువురు విద్యార్దులు జాతీయ స్దాయికి ఎన్నికైనట్లు ,అనేక మెడల్స్‌ను సాధించినారని సీనియర్ కరాటే మాస్టర్ ఆన్నెపు వెంకట్ తెల్పారు.జాతీయ స్దాయిలో గెలుపోందిన విద్యార్దులను కరాటే గ్రాండ్ మాస్టర్ పి.బాలరాజుతో పలువురు అభినందించారు.



# అన్నా చెల్లెల్ల అనురాగానికి ప్రతిరూపం రాఖీ పండుగ





వలిగొండ, మేజర్‌న్యూస్ : అమ్మ ఒడిలో పుట్టి నాన్న సంరక్షణలో పెరిగి ఒకరి కొకరు ప్రేమానురాగాలను పంచుకునే అన్నా చెల్లెళ్ల పండుగే రాఖీ ప్రతి సంవత్సరం శ్రావణమాసం శుక్ల పక్షం పౌర్ణమి రోజు దేశవ్యాప్తంగా రాఖీ పండుగను జరుపు కోవడం సాంప్రదాయం అన్నాచెల్లెళ్లకు అభిమానం అనురాగం ఆప్యాయతను పెంచుతూ కష్ట నష్టాలు సుఖ సంతోషాలలో మేము మీకు అండగా ఉన్నామంటూ భరోసాను సోదరులు కల్పించేదే రక్షా బంధన్ రాఖీ పండుగ నాడు అక్క చెల్లెల్లు తమ సోదరులకు కట్టే రాఖీ వారి ఆత్మీయత అనుబంధాలతో ముడిపడి తమ సోదరులు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరుకుంటే తమ అక్కాచెల్లెళ్లు సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో క్షేమంగా ఉండాలని మర్చిపోకుండా ఉండేందుకు ఏడాదికోసారైనా గుర్తుకు తెచ్చే రాఖీ పండుగా సందర్భంగా సోమవారం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు వివిధ రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు ఒకరినొకరు రాఖీలు కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



**రామన్నపేట :** మండలంలోని వివిధ గ్రామాల్లో మండల కేంద్రంలో ప్రజలు రేఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా అక్క చెల్లెలు అన్నదమ్ములకు చెతికి రాఖీలు కట్టి మిఠాయి తినిపించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. రాఖీ పండుగ సందర్భంగా ఆడపడచులు అన్నదమ్ముల చేతికి రాఖీ కట్టి రక్షా బంధన్‌గా కష్టసుఖాలలో తోడునీడై అండగా వుండాలని, కోరుకున్నారు.



**కోదాడ :** కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం రక్షాబంధన్ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఎక్కడెక్కడో అత్తవారి ఇళ్లలో ఉంటున్న సోదరీమణులు అన్నలపై ఉన్న ప్రేమతో సుదూర ప్రాంతాల నుండి వచ్చి తమ సోదరులకు రాఖీ కట్టి స్వీట్లు తినిపించి ఆశీర్వచనాలు పొందారు. ప్రతి ఇంటా అన్నాచెల్లెళ్ల అనుబంధం ముడి వేసుకుంది.



**చింతపల్లి :** అన్నా చెల్లెళ్ళ,అక్కా తమ్ముళ్ళ ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పండుగ అని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. ఆప్యాయత, అనురాగాలతో రాఖీ పౌర్ణమి జరుపుకుంటున్న ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

చింతపల్లి మండల వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అక్క, చెల్లెలు సోదరులకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, అధికారులు ప్రజలకు రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మాల్ వెంకటేశ్వరనగర్, కురుమేడు, చింతపల్లి గ్రామాలలో రాఖీ దుకాణాలు, స్పీడ్ షాపులు వినియోగదారులతో కిక్కిరిసిపోయాయి. ఆడపడుచుల రాకతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొన్నది.



**నల్గొండ టౌన్ :** నల్గొండ నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకంక్షలు



తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి. సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతిరూపంగా జరుపుకునే అపురూపమైన వేడుక రాఖీ పండుగ అని రాఖీ సందర్భంగా తన సోదరీమణులు (ఆక్కవరం అనంత పద్మ,పిట్ట యశోద).. ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.



**రాఖి పండగలో కంచర్ల బ్రదర్స్**

రాఖి పౌర్ణమి సందర్భంగా హైదరాబాద్‌లోని తమ నివాసంలో సోదరీమణులు, కుటుంబ సభ్యుల మధ్య రాఖి వేడుకలు జరుపుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి.

**యాదగిరిగుట్ట :** సోమవారం రాఖీ పండుగ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ



ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న అనితకి రాఖీ కట్టిన యాదగిరిగుట్ట మహిళ నాయకురాలు సీనియర్ కాంగ్రెస్ మహిళ నాయకురాలు శీలం కస్తూరి, టౌన్ మహిళా అధ్యక్షురాలు గుండు జ్యోతి గౌడ్, గుండు పారిజాత గౌడ్ పాల్గొన్నారు.



**నడిగూడేం :** మండల వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు తమ సోదరులకు రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటుకున్నారు. ప్రజా ప్రధినిధులు అధికారులు తమ తమ నివాసాల్లో రాఖీ వేడుకలు జరుపుకున్నారు.

**యాదగిరిగుట్ట :** భువనగిరి మున్సిపాలిటీలోని రాయగిరి శివారులో వున్న





సహృదయ అనాథ వృద్ధశ్రమంలో రాఖి పౌర్ణమి సందర్భంగా గ్రామానికి చెందిన యువకులు అనాథ వృద్ధశ్రమంలో వృద్ధులకి కుటుంబాలు దూరమైన మేము వున్నాం అని పండుగ వాతావరనని చేసిన యువజన నాయకులు భాను బొజ్జ, బొజ్జ శివా, ఏర్పుల మహేష్, నిల కార్తీక్, మేకల బాబు, ఆనంద్, కొత్త ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**మునగాల :** మండల వ్యాప్తంగా రాఖి పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్బంగా మహిళలు రాఖీ లు కొనుగోలు చేసి తమ సోదరులకు కట్టి అను భంధాన్ని పంచుకున్నారు.పండుగ సంధర్బంగా రాఖీ దుకాణాల,మిఠాయి దుకాణాల వద్ద సందడి నెలకొంది.రోడ్డు పై సహితం మహిళల ప్రయాణం తో ఆటోలు బస్సులు కిక్కిరిసాయి.

**భువనగిరి :** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మంత్రి సీతక్క రాఖీ



కట్టినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుఃభం మాటలాడుతు ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పాడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం మహిళల సంక్షేమమే లక్ష్యంగా వారి రక్షణే ధ్యేయంగా మహిళలను తెలంగాణ రాష్ట్రంలో మహిళమణులుగా చూసుకుంటుందని తెల్పారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గ ప్రజలందరికి రాఖీ శూభాకాంక్షలు తెల్పారు.

**భువనగిరి :** రాఖీ పండుగను పురష్కరించుకుని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్



కుమార్ రెడ్డికి రాష్ట్ర ఓబిసి కో-అర్డినేటర్ బెండ శ్రీకాంత్ నాగలక్ష్మీ రాఖీ కట్టి శూభాకాంక్షలు తెల్పారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే బెండ నాగలక్ష్మీ శ్రీకాంత్‌ను నిండు నూరెళ్లు జీవించాలని ఆశీర్వాదించారు.

# వినూత్న రీతిలో వృక్షా బంధన్



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండలంలోని అనంతారం గ్రామంలో సిజీఆర్ ఆదేశానుసారం గ్రామ యువకుల ఆధ్వర్యంలో వినూత్న రీతిలో "వృక్షా బంధన్" నిర్వహించారు. నేను వృక్షానికి రక్ష - వృక్షం మాకు రక్ష అంటూ నినాదాలు చేసుకుంటూ వృక్షానికి రాఖీ కట్టారు. పర్యావరణ రక్షణ పట్ల అవగాహన పెంచేందుకు చెట్టుకు రాఖీ కట్టి ప్రకృతికి మనకు సంబంధం మొక్కల గురించి అవగాహన కల్పించి, చెట్ల యొక్క ప్రాముఖ్యత గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మామిడి పరంధాములు, సిజీఆర్ జిల్లా భాద్యులు మామిడి శంకర్, సైదులు, నాగార్జున, గోవర్ధన్, శ్రీకాంత్, మహేష్, శ్రీను, నాగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ తహశీల్దారు సాయిరాం బదిలీ

## ఆర్ఐ పి.సుజిత్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ తాసిల్దార్ సాయి గౌడ్ పై పౌతీ విషయంలో అవినీతి ఆరోపణలు రావడంతో విచారణ చేపట్టి అతన్ని బదిలీ చేస్తూ కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ సోమవారం రాత్రి ప్రకటించారు. అదేవిధంగాఆర్ఐ పి.సుజిత్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పరిపాలన విభాగంలో డిప్యూటేషన్ పై పనిచేస్తున్న మరో సీనియర్ అసిస్టెంట్ షఫీ కూడా సస్పెండ్ చేశారు.

# కొండ దిగిన కోడి...



**మాంసం ప్రియులకు ఉపశమనం** **నెల వ్యవధిలోనే ధరలు దక్కుదల**

**విక్రయాలపై శ్రావణమాస ప్రభావం**

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : గత కొన్ని నెలలుగా కొండెక్కి కూర్చు న్న చికెన్ ధరలు దిగొచ్చా యి. గత నెలలో కిలో చికెన్ రూ.280 నుంచి రూ.300 వరకు పలికిన సంగతి తెలిసిందే. దీంతో చికెన్ రేట్లు చూసి సామాన్యుడు తినలేక గుటకలు మింగి సరిపెట్టుకున్నాడు. శుభకార్యాలు, ఫంక్షన్లకు కూడా అత్యవసరం అయితే తప్ప చికెన్ కొనలేని పరిస్థితి. ఇలా ఈ ఏడాది ప్రారంభం నుంచి చికెన్ రేట్లు చుక్కలు చూపిస్తూనే వచ్చాయి. కానీ అనూహ్యంగా ఈ నెల మొదటి వారం నుంచి చికెన్ ధరలు రోజురోజుకు పతన మవుతూ వచ్చాయి. అందు కు కారణం లేకపోలేదు. ప్రస్తుతం శ్రావణ మాసం కావడంతో ఈ నెలంతా పూజలు, వ్రతాలు ఇతర కార్యక్రమాలతో మహిళలు యమ బిజీగా ఉంటారు. దీంతో మహిళలు మాంసా హారాన్ని ఇంట్లోకి రానివ్వరు. మగవారు నేరుగా చికెన్ కొని ఇంటికి తీసుకెళ్లలేని పరిస్థితి. ఏదో రెస్టారెంట్‌కి వెళ్లి తినాల్సిందే. దీంతో చికెన్ వినియోగం తగ్గి ధరలు కూడా పడి పోయాయి. మరోవైపు పూజలు, వ్రతాలతో సంబంధం లేని మరి కొందరు మాంసం ప్రియులు ఇదే అదనుగా చికెన్ లాగించేస్తున్నారు. ఆగస్టు 5న కిలో రూ.180 ఉన్న చికెన్ ధర.. ఆగస్టు 11వ తేదీ ఆదివారం నాటికి రూ.150కి పడిపోయింది. ఆగస్టు 17వ తేదీ శనివారం రూ.158గా ఉంది. ప్రస్తుతం శ్రావణమాసం కావడంతో ఆదివారాలతో సహా అన్ని రోజుల్లో దాదాపు ఇవే ధరలు కొనసాగుతున్నాయి. సాధారణంగా ఆదివారాల్లో గిరాకీ ఎక్కువగా ఉంటుంది. దీంతో మిగతా రోజుల సంగతి ఎలా ఉన్నా.. ఆదివారం రాగానే చికెన్ రేట్లు అమాంతం పైకి ఎగబా కుతాయి. కానీ శ్రావణ మాసం కావడంతో అసలు కొనేవారే కరువయ్యారు. దీనిపై చికెన్ సెంటర్ యజమానులు మాట్లాడు తూ.. త్వరలోనే మళ్లీ చికెన్ ధరలు పుంజు కుంటాయని చెబుతున్నారు.ప్రస్తుతం శ్రావణమాసం కావడం, ఇతర పూజలు ఉన్నందున చికెన్ ధర రూ.150కి తగ్గిందని చెబుతున్నారు. గత నెలలో రూ.280 వరకు ఉందని అన్నారు. ఈ నెల లో వివాహాలు, శుభాకార్యా లు కూడా ఉన్నందున చికెన్ ధర పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

## అభిషేక్ మను సంగ్విని కలిసిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ ఆగస్టు 19 : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ ఎంపీ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రాజ్యసభ ఎంపీ అభ్యర్థిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం జరిగిన సి ఎల్ పి సమావేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిను సీఎం రేవంత్ రెడ్డి అభిషేక్ మను సంఘ్వి నీ పరిచయం చేశారు.

## అడ్వకేట్ సంతోష్‌పై బోరబండ పోలీసుల వేధింపుపై నగర పోలీస్ కమిషనర్‌ను కల్సిన పలువురు న్యాయవాదులు

### అక్రమంగా ఇంట్లో మద్యం అమ్ముతున్న మహిళను సహకరించడంవల్లనే కేసు నమోదు చేశాం : వెస్ట్ జోన్ డి.సి.పి.

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సోమవారం వెస్ట్ జోన్ డి.సి.పి. విలేకరులకు జారీ చేసిన పత్రిక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం....ఈనెల 16వ తేది ఉదయం బోరబండలో వేముల సరళ అనే మహిళా అక్రమంగా మద్యంను విక్రయిస్తున్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో, సరళా ఇంటికి చేరుకోగా,ఇంటి గేట్ లోపలినుంచి తాళం వేసి ఉందని,ఆ సమయంలో ఒక వ్యక్తి బనియన్,లుంగీ ధరించి కనిపించాడని,తమ పోలీసులు అతన్ని గేట్ తెరమని కోరగా, అందుకు అతను తిరస్కరించడం జరిగిందని, తాను ఈ ఇంట్లో అద్దెకు ఉంటున్నట్లు తెలిపారని,తమ పోలీసులు ఆనేక విధంగా ఏంత సర్ది చెప్పిన అతను గేట్ తెరవకపోతే,డ్యూటీ యూనిఫారంలో ఉన్నప్పటికి తమ పోలీసులకు ఏమాత్రం సహకరించకపోవడమేగాక, అయినప్పటికి తమ పోలీసులు అడ్వకేట్ సంతోష్‌పట్ల ఏమాత్రం అమర్యాదగా ప్రవర్తించలేదని,తమ పోలీసులపట్లయే అడ్వకేట్ పరుష పదజాలంతో పోలీసులను వెళ్ళిపోవాలంటూ ఆవేశంగా మాట్లాడడం జరిగిందని వెస్ట్ జోన్ డి.సి.పి. తెలిపారు. చిట్ట చివరికి తమ పోలీసులు గేట్ తాళాలు పగులగొట్టి ఇంటి ఆవరణలోకిక వెళ్ళి చూడగా, అక్రమంగా అమ్మేందుకు 136 మద్యం సీసాలు లభించినట్లు, మద్యం బాటిళ్లను దాచిన చోటును గుర్తించేందుకు తమ పోలీసులకు అర గంట సమయం పట్టిందని డి.సి.పి. పేర్కొన్నారు. ఆ సమయంలో సహ నిందితురాలు అయిన శిల్లోల పుష్ప అనే మహిళలను తమ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోగా,ప్రధాన నిందితురాలు అయిన వేముల సరళ అప్పటికే తప్పించుకున్నట్లు తమ పోలీసులు గుర్తించారని,ఆమె తప్పించుకునేందుకు అడ్వకేట్ పి. సంతోష్ తమ పోలీసుల విధులను అడ్డుకుండడంవల్లనే, ప్రధాన నిందితురాలు తప్పించుకోవడంలో అడ్వకేట్ సంతోష్ కీలక పాత్రను పోషించారని డి.సి.పి. తెలిపారు. పి. సంతోష్‌ను తమ పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌లో విచారించగా,అప్పుడు సంతోష్ తాను ఆ ఇంట్లో అద్దెకు ఉంటున్నానని,తాను న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదిఅని తెలియజేయడం జరిగిందని డి.సి.పి. పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమ పోలీసులు వేముల సరళ,శిల్లోల పుష్ప,పి.సంతోష్‌లపై తెలంగాణ ఎక్సైజ్ చట్టం కింద కేసును నమోదు చేశారని,నేర సంఖ్య నెం. 48/2024 తేది 16.8.2024,అని, సరళపై గతంలో 9 కేసుల్లో ప్రమేయం ఉందని, ఆమెపై ఇప్పటికే సస్పెక్ట్ షీట్‌కూడ తెరిచి ఉందని, ఆమె మంచి ప్రవర్తనకోసం,ఇటీవల ఆమెపై బైండోవర్ కేసునుకూడా నమోదు అయి ఉందన్నారు. ఆ తర్వాత న్యాయవాది సంతోష్ అనే వ్యక్తి,తాను నేరాన్ని ప్రోత్సహించినందుకు క్రిమినల్ చర్యనుంచి తప్పించుకోలేనని గ్రహించి, తాను ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదిని అని చెప్పడం ప్రారంభించాడని, తమ పోలీసులుమాత్రం చట్టపరమైన చర్యలు తీసుకున్నారేతప్పా, సంతోష్ అనే వ్యక్తితో తమ పోలీసులు ఏమాత్రం చెడుగా ప్రవర్తించలేదని, అడ్వకేట్ గ్రూప్ సమర్పించిన పెన్ డ్రైవ్‌లోని వీడియోలో పోలీసులు దురుసుగా ప్రవర్తించినట్లు ఏదియు లేదని డి.సి.పి. తెలిపారు. ఈ విధంగా సాక్షాధారాలను చూస్తే,బోరబండ,మధురానగర్ ప్రాంతాల్లో రౌడీ ఏలిమెంట్స్‌తో కూడిన ఆనేక చట్ట విరుద్ధమైన కార్యకలాపాలను నిరోధించడానికి పోలీసులు చట్ట ప్రకారం ప్రవర్తించడం జరిగిందని డి.సి.పి. తెలిపారు. న్యాయవాద వృత్తి ఒక పవిత్రమైన వృత్తి అని, అది ఏప్పుడు చట్టాన్ని,న్యాయాన్ని కాపాడేవిధంగా ఉండాలని, నగర పోలీస్ కమీషనర్ కె. శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. ఇది ఏల్లప్పుడూ చట్టాన్ని సమర్థించేలా ఉండాలి తప్పా,న్యాయాన్ని ఏల్లంఘించే వారికి మద్ధతు ఇచ్చేదిగా ఉండకూడదన్నారు. ఏది ఏమైనప్పటికి,న్యాయవాదులు దీనిని మరోరకంగా పరిగణించం,దానిని అవమానంగా భావించడం విచారకరమని, ఇది కేసుకు సంబంధించిన వాస్తవాలను తప్పుగా అర్థం చేసుకోవడంవల్ల జరిగిందని స్పష్టంగా కనిపిస్తోందని నగర పోలీస్ కమీషనర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈనెల17వ తేదిన 30 మంది న్యాయవాదులుకల్సి బంజారహిల్స్ రోడ్డు నెం.12లోని ఐ.సి.సి.సి. బిల్డింగ్‌లోగల నగర పోలీస్ కమీషనర్ కార్యాలయానికి చేరుకుని,పోలీస్ కమీషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు తమ అడ్వకేట్ పి. సంతోష్‌ను బోరబండ పోలీసులు వేధించారని, వారిమీద తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. అంతేగాక న్యాయవాదులందరు ఒక పెన్ డ్రైవ్,కొన్ని డాక్యుమెంట్లనుకూడ నగర పోలీస్ కమీషనర్‌కు సమర్పించి,తమ న్యాయవాదిని పోలీసులు ఏవిధంగా వేధించారో, వాటికి సంబంధించిన సాక్ష్యాధారాలు ఉన్నాయని వారు నగర పోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. అందుకు నగర పోలీస్ కమీషనర్,న్యాయవాదులు ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించి, రికార్డులు,సాక్ష్యాలను పరిశీలించిన తర్వాత తమ పోలీసులమీద చర్య తీసుకుంటామని తగిన హామీ ఇచ్చారు. అయితే అందుకు న్యాయవాదులు,వెంటనే పోలీసులమీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయగా, అందుకు నగర పోలీస్ కమీషనర్ ప్రతిస్పందిస్తూ,మీరు ఇచ్చిన రికార్డులను పూర్తిగా పరిశీలించి, నిజాలను తెలుసుకుని, తమవారిమీద తగిన చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి తగిన హామీ ఇచ్చారు.

## అక్కాచెల్లెళ్ల అనురాగానికి రక్షాబంధన్



యాచారం మేజర్ న్యూస్ ( ఆగస్టు 19)బీ ఎస్పీ మోర్చ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష , యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య నివాసంలో ఆయన సోదరీ సోదరీమణులు సోమవారం రోజు రాఖీ కట్టి, వారు ఆరోగ్యంగా ఉండాలని, వారి జీవితంలో రాజకీయ రంగంలో ఉన్నతమైన పదవులు చేపట్టాలని, వారు ఆశీర్వదించారు. . అక్కాచెల్లెళ్ల అనురాగానికి ఎల్లవేళలా ఏ కష్టం వచ్చినా అన్నయ్యగా తోడుంటానని భరోసా ఇవ్వడం ఈ పండగ ఉద్దేశం అన్నారు. ఈ పండుగను కుటుంబ సమేతంగా ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 19 )ఆమనగల్లు పట్టణంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఆమనగల్లు ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ప్రపంచ ఫోటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ డాగు రే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్స్. వీడియో గ్రాఫర్స్ సంఘం అధ్యక్షుడు కాడిగే సత్యం మాట్లాడుతూ ఒక ఫోటో సజీవ సాక్షానికి నిదర్శనం అని ఎన్నో భావాలను ఒక చిత్రంతో తెలిపేదే ఫోటోగ్రఫీ అని చెప్పారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ సంఘం ఉపాధ్యక్షుడు. శ్రీశైలం యాదవ్, ప్రధాన కార్యదర్శి జావేద్. కోశాధికారి వెంకటేష్ యాదవ్, సంఘం సభ్యులు.ఎంఏ అలీం, జబ్బార్, యాదగిరి, నాజర్, శ్రీకాంత్, మహేష్, రాజు, నరసింహ, శేఖర్, గఫార్, ఖలీమ్, రఫీ, ప్రవీణ్ రెడ్డి, గణేష్, శ్రీశైలం, మహేష్ పాల్గొన్నారు.

# కస్తూర్బాగాంధీ పాఠశాలలో రాఖీ వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 19)ః చేవెళ్ల పట్టణంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో సామాజికవేత్త రామకృష్ణారావు, అత్తెల్లి అనంత్‌రెడ్డిల ఆధ్వర్యంలో సోమవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....విద్యార్థులు అంతా కలిసి మెలిసి ఉండాలని, తాము ఒంటరి అనే భావన వీడాలని సూచించారు. నేను నీకు రక్ష... నాకు రక్ష మనందరం దేశానికి రక్ష అంటూ విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు. అనంతరం వారికి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మల్లేషం, పాత్రికేయులు ఆలంపల్లి రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఏవోగా బాధ్యతలు తీసుకున్న శంకర్‌లాల్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 19) ఃచేవెళ్ల మండల వ్యవసాయాధికారిగా శంకర్‌లాల్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇదివరకు చేవెళ్ల మండల వ్యవ సాయా. దికారిణిగా పనిచేసిన తులసి పరిగి బదిలీపై వెళ్లారు. ఈసందర్భంగా నూతన ఏవో శంకర్‌లాల్ మాట్లాడుతూ.... రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ రైతుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం రైతుల కోసం అందించే ప్రతి పథకాన్ని రైతులకు అందేలా చూస్తానని చెప్పారు.

# సత్యరూప్ సిద్ధాంత నేతృత్వంలోని 16 ఏళ్ల ప్రీతం గోలీ

**-కిలిమంజారో పర్వతాన్ని విజయవంతంగా అధిరోహణ -శిఖరాన్ని అధిరోహించి, సమ్మిట్‌లో జెండాను ఆవిష్కరించిన మొదటి ఎన్సీసీ క్యాడెట్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో 16 ఏళ్ల విద్యార్థి ప్రీతం గోలీ తన నగరం నుండి కిలిమంజారో పర్వతాన్ని విజయ వంతంగా అధిరో హించిన అతి పిన్న వయస్కులలో ఒకరిగా చరిత్ర సృష్టించాడు. ప్రతిష్ఠాత్మకమైన యువ పర్వతారోహకుడు 8 రోజుల సాహసయాత్ర తర్వాత జులై 17, 2024న శిఖరాన్ని చేరుకున్నాడు, అది అతని శారీరక దారుఢ్యం మరియు మానసిక స్థితిస్థాపకతను పరీక్షించింది. ప్రస్తుతం 12వ తరగతి చదువుతున్న ప్రీతం, అనుభవజ్ఞుడైన పర్వతారోహకుడు సత్యరూప్ సిద్ధాంతా మార్గదర్శకత్వంలో నలుగురు అధిరోహకుల బృందంతో జూలై 12న తన ప్రయాణాన్ని ప్రారంభించాడు. ఆరోహణ సమయంలో సమూహం అనేక సవాళ్లను ఎదుర్కొంది, అయితే ప్రీతమ్ యొక్క సంకల్పం, పట్టుదల అతన్ని అగ్రస్థానానికి చేర్చాయి. "నేను కిలిమంజారో శిఖరాన్ని అధిరోహించాలనుకునే ప్రధాన కారణాలలో ఒకటి ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను పూర్తి చేసిన తర్వాత, నేను సంతృప్తి చెందలేదు. నేను ఇంకా ఎక్కువ చేయాలని, మరింత ఎక్కాలని, మరిన్ని సాధించాలని కోరుకున్నాను" అని ప్రీతం పంచుకున్నారు. కిలిమంజారో అధిరోహిస్తున్నప్పుడు, కొన్నిసార్లు నేను ఒంటరిగా భావించాను, కానీ నేను దానిని ఆస్వాదించడం నేర్చుకున్నాను. ప్రతి ఒక్కరికీ, ప్రతిదానికీ దూరంగా ఉండటం వల్ల మా జీవితం ఎంత సరళంగా ఉందో నాకు అర్థమైంది. కొన్నిసార్లు నేను ఇంతకు ముందెన్నడూ అనుభవించని ప్రశాంతంగా భావించాను.

# బాచుపల్లి వాసవి కన్‌స్ట్రక్షన్ లీలలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ :నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి నందు వాసవి కన్స్ట్రక్షన్ 2022 నుండి కోమటికుంట చెరువు ఆనుకొని నిర్మాణం చేయుచున్న సమయంలోనే ఎఫ్ ఎల్ టి లో మట్టినింపడం, షెడ్లు వేయడం 8,9 బ్లాక్ ఎఫ్ ఎల్ టి /బఫర్ జోన్ లో రావడంపై 2022లోని ఇరిగేషన్ అధికారులు పోలీస్ కేసు నమోదు చేయడం, అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ కూడా 8 బ్లాక్ లో నిర్మాణం చేయవద్దన్న చేయడంపై పోలీస్ కేసు నమోదు చేయడం జరిగింది. ఇటీవల కాలంలో హైకోర్టు పిల్ నెంబర్ 74/2023 కేసులో తీర్పునిస్తూ వాసవి కన్స్ట్రక్షన్ 8,9 బ్లాకుల నిర్మాణంపై హెచ్ఎండిఏ సంబంధిత అధికారులతో/పిటిషనర్/ బిల్డర్ విచారణ జరిపి నిర్ణయం తీసుకోమనీ ఆదేశించగా, పిటీషనర్ ఆకుల సతీష్ ని పిలవకుండానే వాసవి కన్స్ట్రక్షన్ కి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సహకరించిన విధంగానే, హెచ్ఎండిఏ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సహకరించడమే కాకుండా హెచ్ఎండిఏ అధికారులు ఆగమేఘాల మీద నిబంధనలకు విరుద్ధంగా మళ్లీ 8,9 బ్లాకుల్లో నిర్మాణం చేసుకోవడానికి అనుమతి ఇవ్వడం, చెరువు ఎఫ్ ఎల్ టి కోఆర్డినేట్స్ మార్చడంపై, వాసవి కన్స్ట్రక్షన్ కి కోఆర్డినేట్స్ 8, 9వ బ్లాక్ రాకుండా 30 మీటర్లు తూర్పు నుంచి పడమరకు మార్చడంపై సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసి, పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకుని కోమటికుంట చెరువును రక్షించాలని బిజెపి నేతలు కోరడం జరిగింది. అదేవిధంగా బాచుపల్లి రైన్బో కాలనీ నందు గ్రామపంచాయతీ లేఔట్



నందు 3328 గజాల పార్క్ స్థలం గత కమిషనర్ గోపి నోటిఫై చేయడమే కాకుండా, ఫెన్సింగ్, ఆట వస్తువులు ఏర్పాటు చేయగా, మాదే అని ప్రైవేట్ వ్యక్తులు కోర్టుకెళ్లడం, కోర్టు స్టే ఇవ్వడం జరిగింది. కానీ గత ఏప్రిల్ నెలలో ప్రైవేట్ వ్యక్తులు ఆట వస్తువులు అక్రమంగా తొలగించి, పార్క్ స్థలాన్ని వారి స్వాధీనంలో చేసుకోవడంపై మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు చేయకపోవడమే కాకుండా ఇప్పటివరకు కేసు కూడా నమోదు చేయించలేకపోయారు. ఈ విషయంలో పోలీస్ కేసు నమోదు చేయించి పార్కింగ్ కాపాడాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఎల్ల స్వామి, కుమార్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సతీష్ అరోరా జన్మదిన వేడుకలు

**సతీష్ అరోరా జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ చేసిన అభిమానులు**





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా జన్మదిన శుభ సందర్భంగా మిత్రులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కెపిహెచ్బి లో గల ఆఫీస్ వద్ద కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా శివానంద రేహబిలేషన్ సెంటర్ నందు పేషెంట్ లందరికీ పళ్ళు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో శివానంద రెహబులేషన్ సెంటర్ హెడ్స్ అనంత రెడ్డి, డాక్టర్ యోబు, పవన్ ,వెంకటేష్ ,మురళి, శరత్, శ్యామ్ , శ్రీనివాసరాజు, శ్రీనివాస్ చౌదరి, సత్య ప్రకాష్, చిన్న ప్రకాష్, నాగేశ్వరావు, వంశీ, లక్ష్మణ్ ,పాతూరు గోపి, రాజేష్ ,సాయి, సుభాష్ గౌడ్, రవీందర్ రెడ్డి, పృథ్వీరాజ్ , రమేష్ చౌదరి,రావెల్, మోజేష్, దినేష్ ,ప్రభాకర్ , వెంకటరెడ్డి, నాని, దేవా, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ యూనియన్లు, నకిలీ ఆర్టిస్టులను ఏరివేస్తాం



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని మర్యాద పూర్వకంగా తెలుగు సినీ అండ్ డిజిటల్ ఆర్టిస్ట్స్ యూనియన్ అధ్యక్షులు, తెలంగాణ టైగర్ గ్రూప్ అధ్యక్షులు కే.శోభరాజు (టైగర్ రాజు) కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి సహకరించాలని రాజు కోరారు. నకిలీ యూనియన్ లని, నకిలీ కళాకారులని ఏరువేతకు సహకరించవలసిందిగా రాజు బట్టి ని కోరడం జరిగింది. దీనికి ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఆర్టిస్టుల శ్రేయస్సే లక్ష్యం గా పని చేస్తామని రాజు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి తెలియజేసారు. 24 క్రాఫ్ట్ లో ఆర్టిస్ట్ యూనియన్ ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఇందుకు ప్రభుత్వ సహాయం అవసరమని టైగర్ raju విజ్ఞప్తి చేశారు.

# సోదరీమణులను రక్షించండి

**- తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ**



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఈరోజు తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ఆధ్వర్యంలో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో రక్షా బంధన్ సందర్భంగా 'సోదరీమణులను రక్షించండి' అనే నినాదంతో మహిళలకు సంఘీభావంగా జరిగిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) ప్రెసిడెంట్ శ్రీ బలరాం బాబుబీ జనరల్ సెక్రటరీ శ్రీ రవి బూరబీ జాయింట్ సెక్రటరీ శ్రీ రామ్ ముప్పన, ఈవెంట్ ఫెసిలిటేటర్స్ అసోసియేషన్ (టీఈఎఫ్ఏ) ప్రెసిడెంట్ శ్రీ కుమార్ రాజా, ట్రెజరర్ శ్రీ సూర్యనారాయణ మరియు ఇతర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా కే-పాప్ కాంటెస్ట్ 2024 ప్రాంతీయ రౌండ్‌లో కే. పాప్ బీట్ లకు అనుగుణంగా హైదరాబాద్ బీట్‌లు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్‌లోని కె-పాప్ అభిమానులకు ఈ వారం ఒకే ఒక గమ్యస్థానం ఉంది, ఎందుకంటే వారు నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఆల్ ఇండియా కె-పాప్ కాంటెస్ట్ 2024 యొక్క ప్రాంతీయ రౌండ్‌ను చూసేందుకు వందలాది మంది గుమిగూడారు. మొత్తం 37 రీజియన్‌లో ఆన్‌లైన్ రౌండ్ పోటీకి 773 రిజిస్ట్రేషన్‌లు వచ్చిన తర్వాత పాల్గొనేవారు రౌండ్‌కు ఎంపికయ్యారు. ప్రాంతీయ రౌండ్‌లో 26 జట్లు డ్యాన్స్ విభాగంలో 15 జట్లు ప్రదర్శన ఇవ్వగా, మరో 11 జట్లు గాత్ర విభాగంలో పోటీలో పాల్గొన్నాయి.

ఈ అద్భుతమైన ప్రదర్శనలో సెజల్ దూబే నాయెన్ యొక్క '. ఏ .బి.సి.డి'కి ప్రదర్శించారు మరియు నృత్య విభాగంలో అగ్ర బహుమతిని పొందారు. అదేవిధంగా, శైలీ ప్రీతం జైకో ద్వారా 'స్పాట్!'తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది మరియు హైదరాబాద్ ప్రాంతీయ రౌండ్‌లో గాత్ర విభాగంలో అగ్ర బహుమతిని పొందింది. ఈ ఇద్దరు పాల్గొనేవారు ఇప్పుడు అక్టోబర్ 19న న్యూఢిల్లీలో జరగనున్న సెమీ-ఫైనల్‌లో ప్రదర్శన ఇవ్వనున్నారు.

హైదరాబాద్ ప్రాంతీయ రౌండ్‌లో అనూహ్యంగా మంచి ప్రదర్శన చేసిన ఇతర పార్టిసిపెంట్లలో డ్యాన్స్ విభాగంలో మొదటి రన్నరప్‌గా నిలిచిన హర్షవర్ధిని కూడా ఉన్నారు. ఆమె పాపులర్ ట్రాక్ 'హాట్' బై సెవెన్టీన్‌కి డ్యాన్స్ చేసింది. టి. ఎక్స్ .టి ద్వారా 'డెజా వు'కి ప్రదర్శన ఇచ్చిన తర్వాత 'ఎనిమోయా' డ్యాన్స్ విభాగంలో రెండవ రన్నరప్‌గా నిలిచింది.

గాత్ర విభాగంలో పోటీ చాలా తీవ్రంగా ఉంది, లియా (ఇట్జీ) రచించిన 'బ్లా ఫ్లవర్ 'కు సాహితీ పి మొదటి రన్నరప్ బహుమతిని కైవసం చేసుకుంది. ది వన్ - 'వింటర్ లవ్' ఓస్ట్ - దట్ వింటర్, ది విండ్ బ్లోస్‌కి ప్రదర్శన ఇచ్చిన




తర్వాత తేజస్విని సెకండ్ రన్నరప్‌గా నిలిచింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో, హైదరాబాద్ ప్రాంతీయ రౌండ్‌లో పాల్గొన్నవారు అత్యంత ప్రజాదరణ పొందిన పాటలు ఇట్జీ యొక్క 'బోర్న్ టు బి', ఈస్పా యొక్క 'సూపర్నోవా', బేబీ మాన్‌స్టర్ యొక్క 'షీష్' మరియు లీ హాయ్ యొక్క 'బ్రీత్'. కే .పాప్ తన పరిచయం గురించి మాట్లాడుతూ, స్వర విభాగంలో విజేత అయిన శైలీ ప్రీతమ్ మాట్లాడుతూ, "నా కే - పాప్ ప్రయాణం 2018లో ప్రారంభమైందనీ, బి.టి.ఎస్ యొక్క 'బ్లడ్ స్వేట్ టియర్స్' వీడియోను నాకు పంపిన స్నేహితుడికి ధన్యవాదాలు తెలిపారు.

## ఎబిక్స్ ఇంక్ కొనుగోలు కోసం 248.50 కోట్లను సమీకరించిన ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎరయా లైఫ్‌స్పేస్ లిమిటెడ్ తన క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ ఇష్యూ యొక్క విజయవంతమైన సభ్యత్వాన్ని ప్రకటించి సుమారు 248.50 కోట్లను సేకరించింది. యునైటెడ్ స్టేట్స్‌లోని టెక్సాస్‌లోని డల్లాస్‌లోని దివాలా కోర్టు ఇప్పటికే ఆమోదించిన ఎబిక్స్ ఇంక్ లో 100% ఈక్విటీని కొనుగోలు చేయడం కోసం చెల్లింపుల చివరి దశలో ఈ నిధులు ఉపయోగించబడతాయి. క్యూ.ఐ.పి లోని ప్రముఖ పెట్టుబడిదారులలో ఎబిసు గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్, నెక్స్‌పాక్ట్, యునికో గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ మొదలైనవి ఉన్నాయి. ఈ క్యూ.ఐ.పి అనేది ఎబిక్స్ ఇంక్ కొనుగోలు కోసం కంపెనీ యొక్క నిధుల వ్యూహంలో అంతర్భాగంగా ఉంది. మిగిలిన అవసరమైన మూలధనాన్ని సమీకరించడానికి, అంతర్జాతీయ మార్కెట్‌లో అదనపు సెక్యూరిటీలు, కన్వర్టిబుల్ బాండ్‌లు మరియు ఇతర ఆర్థిక సాధనాలను జారీ చేయడానికి కంపెనీ యోచిస్తోంది.ఎరయా నేతృత్వంలోని కన్సార్టియం జూన్ 2024లో ఎబిక్స్ ఇంక్ యొక్క 100% ఈక్విటీని పొందేందుకు బిడ్‌ను సమర్పించింది, ఇది ఎబిక్స్ ఇంక్ కోసం అత్యధిక మరియు ఉత్తమ బిడ్‌గా ఆమోదించబడింది మరియు చివరికి వేలం ప్రక్రియను పర్యవేక్షించిన తర్వాత విజేతగా ప్రకటించింది.

సూర్య



# శివగంగ లిఫ్ట్ ప్రారంభించిన ఎస్ఐ సైదిరెడ్డి

**- కాంగ్రెస్ వచ్చింది లిఫ్టులకు కల తెచ్చింది**

**- లిఫ్ట్ చైర్మన్ గుడిసె వెంకట్ రెడ్డి**



చింతలపాలెం, మేజర్‌న్యూస్ : శివగంగ ఎత్తిపోతల పథకాన్ని సద్వినియోగం చేసుకొని రైతులు తమ పంట పొలాలను సస్య శ్యామలం చేసుకోవాలని చింతల పాలెం ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెల్లటూరు శివారులో గల శివగంగ ఎత్తి పోతల పథకం మోటార్లను, లీకేజీ అవుతున్న పైపులను ప్రభుత్వ సహకారంతో మరమ్మతులు నిర్వహించి ప్రారంభించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ సైదిరెడ్డి ఎత్తిపోతల పథకం మోటార్లను ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. శివగంగ ఎత్తిపోతల పథకం చైర్మన్ గుడిసె వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, నారాయణరెడ్డి, మోర్తాల సీతారెడ్డి, చింతలపాలెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, హనివి రెడ్డి, గోపయ్య, సుందర మౌలేశ్వర్ రెడ్డి, వీరబాబు, పుల్లయ్య, చంద్రయ్య, రవి, సత్యం, అంకిరెడ్డి, నరేందర్ రెడ్డి, గోవింద్ రెడ్డి, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# 50 శాతం కుడా పూర్తి కాని రైతు ఋణమాఫీ

**- అర్హులైన రైతులందరికీ వెంటనే పూర్తి చేయాలి - మేక అశోక్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు**




రామన్నపేట, మేజర్‌న్యూస్ : అర్హులైన రైతులందరికీ ఋణ మాఫీ పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపియం కార్యాలయంలో జరిగిన రైతు సంఘం మండల కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 44 లక్షల మంది రైతు ఋణ మాఫీ కోసం ఎదురు చుస్తుండగా మూడు దశలు ముగిసినా కేవలం 22 లక్షల మందికి మాత్రమే కనీసం యాభై శాతం ఋణ మాఫీ పుర్తి కాలేదని ఆయన అన్నారు. చాలా మంది రైతులు రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లుగా ఋణ మాఫీ అవుతుందని వేచి చూస్తున్నా అన్ని అర్హతలున్నా చాలా మందికి మాఫీ కాకపోవడంతో ఆందోళన చెందుతూ బ్యాంకులు, వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నా వారి వద్ద కుడా ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారని రాష్ట్ర బడ్జెట్ లో 26 వేల కోట్లు కేటాయించి ఇప్పటిచి 17933 కోట్లు మాత్రమే విడుదల చేసి ఋణమాఫీ తుది దశకు చేరుకుందని, ప్రభుత్వం చెప్పటం సరికాదని.మేక అశోక్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేషన్ కార్డులు ఉన్నవారికి సైతం ఋణ మాఫీ అమలు అని చెప్పినా ఇప్పటికీ అది ఆచరణ రుపంలోకి రాలేదని నోటి మాటతో చెప్పటం కాకుండా వాస్తవంగా అమలు చెయాలని రీషేడ్యూల్ చేసిన రైతులను పరిదిలోకి తీసుకోవాలని రామన్నపేట మండలంలో రైతు సంఘం సర్వే నిర్వహించగా ఎస్.బి.ఐ 3000 మంది లోన్ తీసుకుంటే 1500 మందికి, పి.ఏ.సి.ఎస్.లో 720 మందికి 330 మందిచి,కెనర బ్యాంకు 1100 మందికి గాను 400 మందికి గ్రామీణ వికాస్ బ్యాంకులో 1100 మందికి 400 మందికి మాత్రమే ఇప్పటికీ ఋణ మాఫీ జరిగింది రాని అర్హులైన రైతులందరూ ఆందోళన చెందుతున్నారని ఋణ మాఫీ కాని రైతులందరికీ గ్రామాల్లో వ్యవసాయ, బ్యాంకు అధికారులు ప్రత్యేకంగా గ్రీవేన్స్ డేలు నిర్వహించి అర్హులైన వారందరికీ పూర్తి స్థాయిలో ఋణ మాఫీ చేయాలని లేని పక్షంలో రైతులతో ఆందోళన నిర్వహిస్తామని మేక అశోక్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, కందుల హనుమంతు,పండుగ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నా భోజనం వేరే సంస్థకు అప్పగించొద్దు

**సీఐటీయూ శాఖ**



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్నా భోజన పథకం నిర్వాహనను హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కి ఇచ్చే ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని తెలంగాణ మధ్యాహ్నా భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్నా భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం నల్ల గొండ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో మధ్యాహ్నా భోజన పథకం నిర్వహణను హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు ఇవ్వద్దని, ఇతర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కార్మికులతో కార్యాలయంలో సమ ర్పించడం జరిగినది. ఈ సందర్భంగా సత్యనారా యణ మాట్లాడుతూ గత 24 సంవత్సరాల నుండి మధ్యాహ్నా భోజన పథకంలో కార్మికులు అనేక కష్టనష్టాలకు ఓర్చి పనిచేస్తున్నారని వీరిలో అత్యధికులు ఎస్సీ ఎస్టీ వెనుకబడిన తరగతులకు చెందిన వారేనని ప్రభుత్వం వారి పొట్ట కొట్ట వద్దని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన అనేక ధర్నాలు, రాస్తారోకోలు, సమ్మెలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మధ్యాహ్నా భోజన కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వారికి నెలకు పదివేల వేతనం ఇస్తామని హామీలు ఇచ్చి కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా చేర్చారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్మికులకు ఇచ్చిన హామీని మరిచి పథకాన్నిస్వచ్ఛంద సంస్థలకు ఇచ్చి వారి పొట్ట కొట్టాలని యోచిస్తుందని ఇది చాలా బాధాకరమని ఇలాంటి ఆలోచనలు విరమించుకొని కార్మికులకు ఇస్తామన్న 10000/- రూపాయల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే సుమారుగా 7, 8 నెలల నుంచి వేతనాలు, బిల్లులు, గుడ్ల బిల్లులు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేసి మధ్యాహ్నా భోజన కార్మికులను ఆదుకోవాలని, గుర్తింపు కార్డులు, ప్రోసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం, వంట పాత్రలు, వంట షెడ్లు తదితర మౌలిక వసతుల సాధనకై ఆగస్టు 21వ తేదీ బుధవారం రోజున చలో హైదరాబాద్ విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం వద్ద తెలంగాణ మధ్యాహ్నా భోజన పథకం యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించె మహా ధర్నాకు వంట బందు చేసి జిల్లాలోని కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సానుకూలమైన ప్రకటనలు చేసి పెండింగ్ బిల్లులు విడుదల చేసి కార్మికులని ఆదుకోవాలన్నారు లేని పక్షంలో ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ జిల్లా ఉపాధ్యక్షురాలు చింత సంగీత, నాయకులు దొడ్డి ఆండాలు, దండ పుష్పలత, ఇందిర పాల్గొన్నారు.

# వివాహ ఖర్చులకు ఆర్థిక సహాయం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్**

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన కొంపల్లి యాదయ్య నర్సిమ్మల కూతురు వివాహం కుదిరి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. విషయయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ వివాహ ఖర్చులకు రూ.15,000/- ఆర్థిక సహాయంను అందజేసి తన ఉదారతను చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో తన వంతుగా పేదలకు అండగా ఉంటానని తెలిపారు.ఆర్థిక సహాయాన్ని తీసుకున్న కొంపల్లి యాదయ్య నర్సిమ్మ దంపతులు శేఖర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, పిఏసిఎస్ డైరెక్టర్ వట్టికోటి వెంకటేష్, పాలకూరి యాదయ్య, జె.వి.గౌడ్, కర్నాటి వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు మాధగోని నగేష్,అనంత నరేష్, కొంపెల్లి శ్రీను,మునుకుంట్ల సతీష్, కర్నాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు 21న మాలల భారత్ బంద్ విజయవంతం చేయండి

**- జాతీయ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు**

**- సుప్రీం తీర్పును తక్షణమే ఉపసంహరించుకోవాలి**

**- వ్యాపార విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాలి**



మునుగోడు, మేజర్‌న్యూస్ : వ్యాపార, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా ఈ నెల 21 న బంద్ పాటించాలని మాలమహానాడు జాతీయ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు కోరారు. సోమవారం మునుగోడు మండల కేంద్రములో మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లం బాల శివ రాజు అధ్యక్షతన మాలమహానాడు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోలి సైదులు పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యములో ఆగస్టు 21 న భారత్ బంద్ పిలుపు నివ్వడం జరిగిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మాలలు పార్టీలకు అతీతంగా ముందుకు రావాలన్నారు. సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును ఉపసంహరించుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా నిరసనలు, ర్యాలీలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా బంద్ పాటించి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మేదావులు, విద్యార్ధులు,యువకులు అంబేద్కర్ వారసులు కథం తొక్కి తమ గళం విప్పాలని సూచించారు. రాష్ట కార్యదర్శి తెలగమల్ల యాదగిరి, నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లం బాల శివరాజు, మండల అధ్యక్షుడు చలిచీమల యాదగిరి, నాయకులు ఎన్నమల్ల వెంకట్, గాదరి దశరథ, రెడ్డిమల్ల వెంకట్ పాల్గొన్నారు.